జిజిహెచ్‌లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో పాలియాటివ్ కేర్ ప్రోగ్రాంలో పనిచేసేందుకు జనరల్ ఫిజీషియన్ లేదా వైద్యాధికారి, మూడు స్టాఫ్ నర్సుల పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డిసెంబర్ 26 నుంచి 2025 జనవరి 4వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల్లోగా రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తును అందించాలన్నారు. పూర్తి వివరాలకు తూర్పు గోదావరి జిల్లా https://eastgodavari.ap.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

నిర్బంధంపై రైతుల ఆగ్రహం

నూతన జాతీయ మార్కెట్ చట్టం ముసాయిదా కాపీల దహనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నిర్బంధంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ మార్కెట్ చట్టం ముసాయిదా కాపీలను దహనం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా రాజమహేంద్రవరం శ్యామల సెంటర్ బాలాజీ దాస్ విగ్రహం వద్ద రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం ముసాయిదా కాపీలను దహనం చేశారు. నూతన మార్కెట్ చట్టం ముసాయిదాను తక్షణం రద్దు చేయాలని, రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని ఆపాలని, రైతు సంఘాలతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లే వాల్ ప్రాణాలు కాపాడాలని నినదించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కె.జోజి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు మాట్లాడారు. నూతన జాతీయ మార్కెట్ విధానం పేరుతో ఢిల్లీ రైతు ఉద్యమం ఫలితంగా రద్దు చేసిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను దొడ్డి దారిన అమలు చేసేందుకు కేంద్రంలో మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను కార్పొరేటీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడం దుర్మార్గమన్నారు. ఆహార సబ్సిడీపై నగదు బదిలీని ప్రోత్సహించడం ద్వారా ఎఫ్‌సిఐని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ మరింత కుదిస్తున్నారన్నారు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం ముసాయిదాని రూపొందించారని చెప్పారు.

భవిష్యత్తులో మద్దతు ధరల వ్యవస్థను, ప్రజా పంపిణీ వ్యవస్థను రద్దు చేసే కుట్రలు, కుయుక్తులు కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని చెప్పారు. రైతులకు, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం, రైతు రుణ విమోచన చట్టం తీసుకురావాలని కోరారు. విద్యుత్ ప్రయివేటీకరణ ఆపాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. రైతు సంఘాల్లో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించాలన్నారు. ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణిచివేత చర్యలు ఆపాలన్నారు. నోయిడా -గ్రేటర్ నోయిడా భూ హక్కుల కోసం పోరాటం చేస్తున్న రైతులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించడం తగదన్నారు. లక్సర్ జైల్లో ఉన్న రైతులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమ సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో మరో రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు బుద్ధుడు, పడాల.రామకష్ణ, సీఐటీయూ నాయకులు ఎస్.ఎస్.మూర్తి, బి.పవన్, పూర్ణిమరాజు, ప్యారిలింగం, నాయకులు అప్పారావు, రామారావు, సుబ్రహ్మణ్యం, రాజేష్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ప్రతులను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

నిరసన తెలుపుతున్న హెల్త్ అసిస్టెంట్లు

హెల్త్ అసిస్టెంట్ల భవిష్యత్తు ప్రశ్నార్థకం

రాష్ట్ర వ్యాప్తంగా 930 మంది తొలగింపు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహించిన హెల్త్ అసిస్టెంట్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. కోర్టు తీర్పు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 930 మందిని తొలగించడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. తమను విధుల్లోకి తీసుకుని ఆదుకోవాలని హెల్త్ అసిస్టెంట్లు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది సైతం వారికి మద్దతుగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు.

కోర్టు ఆదేశాలతో తొలగింపు

పదో తరగతి విద్యార్హతతో అప్పటికే శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా శిక్షణ పొందిన వారిని మేల్ అసిస్టెంట్లుగా నియమించేందుకు 2022 జులైలో అప్పటి టిడిపి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అదే ఏడాది అగస్టులో రాత పరీక్ష నిర్వహించి 2003లో ఉద్యోగాలను భర్తీ చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఈ పోస్టులపై వివాదం కొనసాగుతోంది. అప్పుడు ప్రకటించిన మెరిట్ జాబితాల ప్రకారం తొలుత హైకోర్టు ఆదేశాల మేరకే ఇంటర్ వారికి పోస్టింగులు ఇచ్చారు, హైకోర్టు ఆదేశాలపై సుప్రీం కోరట్టు స్టే ఇచ్చింది. సుప్రీం కోర్టు తుది ఆదేశాల మేరకు వీరిని 2012లో విధుల నుంచి తప్పించారు. 2013లో మళ్లీ 1207 జిఒ ద్వారా విధుల్లోకి తీసుకున్నారు. దీనిపై న్యాయవివాదం తలెత్తగా 11 ఏళ్ల సుదీర్ఘకాలం అనంతరం ఈ నెల 5న తెలంగాణ హైకోర్టు తుదితీర్పు ఇచ్చింది. దీంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమితులైన 1200 మందిని తొలగించారు. వీరిలో 930 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కాగా మిగిలిన 270 మంది తెలంగాణాకు చెందిన వారు.

ఉద్యోగాలు కోల్పోయిన వారి సగటు వయసు 50 ఏళ్లు ఈ ఉద్యోగాలపైనే ఆధారపడ్డ తమ కుటుంబాల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తీసుకున్న గందరగోళ నిర్ణయాల వల్ల తాము శిక్ష అనుభవిస్తున్నామని, రెగ్యులర్ చేస్తారని ఆశపడితే ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగం కూడా పోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొలగించడానికి ఇంకా 90 రోజుల గడువు ఉన్నదని సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం కూడా ఇవ్వకుండా ఇలా హఠాత్తుగా ఒక్కరోజులోనే ఉత్తర్వులు ఇచ్చి తొలగించడం అన్యామన్నారు. జిల్లాల వారీగా శ్రీకాకుళం 123, విజయనగరం 56, విశాఖపట్నం 142, తూర్పు గోదావరి 92, పశ్చిమ గోదావరి 111, కష్ణా 94, గుంటూరు 76, ప్రకాశం 75, నెల్లూరు 54, చిత్తూరు 10, కడప 33, అనంతపురం 40 మంది ఉద్యోగాలను కోల్పోయారు.

సానుకూలంగా స్పందించాలి

మెరిట్ ఆధారంగా జాబితా రూపొందించి రాష్ట్రంలో శాంక్షన్ పోస్టులన్నీ భర్తీ చేయాలి. ఈ విధంగా భర్తీ చేస్తే నష్ట తీవ్రత తగ్గే అవకాశాలున్నాయి. అధిక శాతం మంది తిరిగి ఉద్యోగం పొందే అవకాశం ఉంది. 22 ఏళ్ల సర్వీసు ఉంది.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయ బద్ధంగా వ్యవహరించాలి.

- జివివి.ప్రసాద్, రాష్ట్ర కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం

చిట్యాల హైస్కూల్లో హిందీ టీచర్ నియామకం

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - గోపాలపురం

ఎట్టకేలకు చిట్యాల హై స్కూల్‌లో హిందీ టీచర్‌ను డిప్యూటేషన్ పై నియమించారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిట్యాల హైస్కూల్లో గతేడాది ఆగస్టులో హిందీ టీచర్ బదిలీపై వెళ్లిపోయారు. అప్పటి నుంచి పాఠశాలలో హిందీ టీచర్లు లేరు. దీంతో నేటికీ ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు హిందీ సిలబస్‌ను ప్రారంభించలేదు. ఈ పాఠశాలలో 318 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అందులో 57 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. హిందీ సిలబస్ పూర్తి కాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సమస్యలపై 'ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల అవస్థలు' శీర్షికన ఈనెల 14న ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. పాఠశాలలో హిందీ టీచర్ కొరత సమస్యను పరిష్కరించేందుకు తాత్కాలికంగా డిప్యూటేషన్‌పై వాదాలకుంట హై స్కూల్ టీచర్‌ను నియమించారు. మరో పాఠశాల నుంచి మరొక హిందీ టీచర్‌ను డిప్యూటేషన్‌పై వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని హెచ్ఎం శ్రీపాద లక్ష్మీనరసింహాశాస్త్రి తెలిపారు.

హిందీ పాఠాలు చెబుతున్న టీచర్

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు

డ్రీమ్స్‌లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలోని డ్రీమ్ స్కూల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగి నిర్వహించారు. డ్రీమ్స్ విద్యాసంస్థల చైర్మన్ అంగర రమేష్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. క్రిస్మస్ విశిష్టతను విద్యార్థులకు వివరించేందుకే వేడుకలను నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ జి.విమలారోజి, వి.సంధ్యకుమారి, ఎన్.దీపిక, డ్రీమ్స్ ఫస్ట్ స్టెప్ ప్రీస్కూల్ ప్రిన్సిపల్ కె.లలితాదేవి, ఉపాధ్యాయులు ప్రసన్నకుమారి, శరత్, వెంకటలక్ష్మి, పద్మావతి, రాజ్యలక్ష్మి, అలేఖ్య, జ్యోత్స్న, రోజా, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు మృతిపై ఫిర్యాదు

సీతానగరం : రాపాకలోని చిట్టిబాబా ఆశ్రమంలో ఏనుగు అనుమానాస్పద మృతిపై న్యాయవాది చిడిపి నకుల సురేష్ యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ మంగళగిరి అధికారికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఏనుగు మరణంపై సమగ్రమైన, స్వతంత్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. పశువైద్యాధికారి ఫణీంద్ర తెలిపిన వివరాలకు, ఆశ్రమ ప్రతినిధి జగ్గుబాబు తెలిపిన వివరాలకు పొంతన లేదన్నారు.

ఫిబ్రవరి 23, 24 తేదీల్లో 3వ పిల్లల పండుగ

గోదావరి బాలోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గోదావరి బాలోత్సవం 3వ పిల్లల పండుగను 2025 ఫిబ్రవరి 23, 24 తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు అసోసియేట్ అధ్యక్షుడు విఎస్ఎస్.కృష్ణకుమార్, గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.తులసి, వెల్లడించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బాలోత్సవం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ తులసి మాట్లాడారు. రెండేళ్లుగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో 2 వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి ఈ బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23, 24 తేదీల్లో ఎస్‌కెవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ 3వ పిల్లల పండుగ జరుగుతుందన్నారు.

అకడమిక్, కల్చరల్ విభాగాల్లో 40 అంశాల్లో 60 పోటీలను సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది మరికొన్ని కొత్త అంశాలు చేర్చాలనే దానిపై ఆలోచన చేస్తున్నామని వివరించారు. నేటి పిల్లలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలు, చదువు, ర్యాంకులు అంటూ పరుగులు పెట్టడంతోనే సరిపోతుందని, ఎటువంటి ఆటవిడుపు, ఆటపాటలు లేకుండా పోయాయన్నారు. ప్రతిభ ఉన్నా దాన్ని బయటికి తీసే అవకాశం ఉండటం లేదన్నారు. దానికోసమే ఈ బాలోత్సవం వేదికను ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు తమకు మంచి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి ఏటా 10 వేలకు తగ్గకుండా విద్యార్థులు బాలోత్సవానికి వస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది కూడా అలాగే విజయవంతం చేయాలని కోరారు. కృష్ణకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయని వారు పోరాటం చేసిన వారిని దేశభక్తి విషయంలో ప్రశ్నిస్తున్నారన్నారు. సమాజంలో ఏం జరుగుతుందో వాస్తవాలు పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి బాలోత్సవం ద్వారా అన్ని విషయాలను చిన్నారులకు అర్థమయ్యేలా వివరించడానికి వీలవుతుందన్నారు. పిల్లల్లో నెలకొన్న చెడు భావాలను పోగొట్టేందుకు ఇదోక మంచి వేదిక కావాలని ఆకాంక్షించారు. సమావేశంలో బాలోత్సవం నిర్వాహకులు బిఎస్ఎన్ మూర్తి, సాయిబాబా, పట్నాయక్, నవీన కుమారి, బాపిరాజు, అంజలి, జార్జ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

గొడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, రాజకీయ పార్టీల ప్రతినిధులు

ఇవిఎంల గొడౌన్ పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్థానిక ఎఫ్‌సిఐలో ఇవిఎంల గొడౌన్‌ను కలెక్టర్ పి.ప్రశాంతి, రాజమహేంద్రవరం ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సోమవారం సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు నియోజక వర్గాల వారీగా ఈ తనిఖీలు నిర్వహించి రిజిస్టర్‌లో సంతకాలు చేశామన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలైన బ్యాలెట్ యూనిట్స్ పార్లమెంటు నియోజక వర్గాలు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఇవిఎంల యూనిట్లను నిరంతర సిసి కెమెరాల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహశీల్దార్ పిహెచ్‌జిఆర్.పాపారావు, రాజకీయా పార్టీల ప్రతినిధులు సలాది ఆనంద్, బూర రామచంద్రరావు, రెవెన్యూ, భద్రత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - చాగల్లు

రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తహశీల్దార్ ఎం.మెరికమ్మ అన్నారు. సోమవారం మార్కొండపాడు పంచాయతీ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. సదస్సులో 14 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కండ్రిగ లక్ష్మి, టిడిపి నాయకులు కె.హరేకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ టి.శ్రీనివాస్, ఆర్ఐ కమల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుకొండ : రెవెన్యూ సదస్సుల ద్వారా భూముల సమస్యకు పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ సుస్వాగతం తెలిపారు. జంబూపట్నంలో సోమవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు సంబంధించిన భూముల సమస్యను తమ దష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదస్సులో 10 అర్జీలు వచ్చాయన్నారు.

పెరవలి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - పెరవలి

పెరవలి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్‌పి నరసింహ కిషోర్ సోమవారం పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గంజాయి రవాణా అడ్డుకట్టకు ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. నిడదవోలు పరిధిలో గంజాయి కేసులు తక్కువ అన్నార. గల్ఫ్ వెళ్లేవారు లైసెన్స్ పొందిన ఏజెంట్ల ద్వారా వెళ్లాలన్నారు. ఉపాధి కోసం వెళ్లి ఇతర దేశాల్లో చిక్కుకున్న నలుగురిని జిల్లాకు తీసుకొచ్చామన్నారు. ఇసుక ర్యాంపుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తే కేసులు నమోదు చేయాలన్నారు. ఇసుక ర్యాంపులో సిసి కెమెరాల ఆధారంగా దళారులను గుర్తించాలన్నారు. తహశీల్దార్, విఆర్ఒల ఆధ్వర్యంలో దళారీ వ్యవస్థను అరికట్టాలన్నారు. ఆయన వెంట డిఎస్‌పి జి.దేవకుమార్, సిఐ పివిజి.తిలక్, ఎస్‌బి సిఐ అనుసూరి శ్రీనివాస్, ఎస్ఐలు జి.శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వరరావు ఉన్నారు.

రైతు లేనిదే రాజ్యం లేదు

కడియం : రైతు లేనిదే రాజ్యం లేదని, రైతే రాజుని, మానవ మనుగడకు ఆహారమే ప్రాధాన్యమని అలాంటి ఆహారాన్ని మనకు అందిస్తున్న అన్నదాతలకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని జేగురుపాడు సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షులు యాదల సతీష్‌చంద్రస్టాలిన్ అన్నారు. స్టాలిన్ ఆధ్వర్యంలో గ్రామంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదర్శ రైతులను గౌరవించి వారిసేవలను కొనియాడారు. రైతులు ఏరువాక పనులకు సిద్ధం చేస్తున్న ఎద్దులకు పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్టాలిన్ మాట్లాడారు. వ్యయం పెరిగినా సాయం మరువనివాడు, పొలంలో నడుం వంచి దేశానికి వెన్నెముకగా నిలిచేవాడు రైతు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

అఖిలపక్ష సమావేశానికి అనుమతి కోసం వినతి

ప్రజాశక్తి- గోకవరం

తమ సమస్యలపై ఈనెల 28న తలపెట్టిన అఖిలపక్ష సమావేశానికి అనుమతి ఇవ్వాలని అస్సాగో బాధితులు కలెక్టర్ పి.ప్రశాంతికి సోమవారం వినతిపత్రం అందించారు. దీనిపై కలెక్టర్ స్పందించారు. పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు అస్సాగో కంపెనీపై నివేదిక సమర్పించాలని బాధితుల సమక్షంలో ఆదేశించారు. దీనిపై బాధితులు మాట్లాడుతూ, అఖిలపక్ష సమావేశానికి అనుమతి కోరడానికి వెళ్ళిన తమకు కలెక్టర్ తగిన భరోసా కల్పించారన్నారు. త్వరలోనే తమ గ్రామాన్ని సందర్శించి సమస్య పరిష్కారానికి కీషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామంలో విధించిన పోలీస్ ఆంక్షలను సడలించి, మానవ హక్కులను కాపాడాలని వారు కోరుతున్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న అస్సాగో బాధితులు

కార్టూ'నిజం'



గ్రీవెన్స్‌లో సిబ్బంది కీలక పాత్ర

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను స్వీకరించి, వారికకి ప్రత్యేక ఐడితో కూడిన సంఖ్యను కేటాయించడంలో గ్రీవెన్స్ సెల్‌లో విధులు నిర్వహించే సిబ్బంది కీలకమైన పాత్ర పోషించాల్సి ఉంటుందని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడంలో భాగంగా తొలుత గ్రీవెన్స్ కంట్రోల్ రూమ్‌ను ఆమె తనిఖీ చేశారు. అనంతరం జెసితో కలిసి అర్జీలు స్వీకరించారు.

పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ విధుల్లో ఉన్న సిబ్బందితో అర్జీలను ఇవ్వడం కోసం వాచ్చే ప్రజలతో వ్యవహరించే తీరుపై వాకబు చేశారు. అర్జీ దారులకు స్లిప్ జారీ చేసి, ఏ అధికారి వద్దకు వెళ్ళాలో సూచనలు చేయాలన్నారు. అర్జీ దారులకు సంబంధిత శాఖ అధికారి రిమార్క్‌తో కూడిన అర్జీని ఇస్తారన్నారు. వాటిని పిజిఆర్ఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి, అర్జీ సంఖ్య ఆధారంగా రశీదు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. డేటా ఎంట్రీతో పాటు శాఖల వారీగా అర్జీల వివరాలు కంప్యూటర్, రిజిస్టర్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఆడిటింగ్ చేపట్టిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రంలో జెసి ఎస్.చిన్నరాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, సిపిఒ ఎల్.అప్పలకొండ, జిల్లా సహకార అధికారి ఎం.జగన్నాథరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఎ.దుర్గేష్, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

ఇసుక విధానంలో కూటమి ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమల్లో కూటమి ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని వైసిపి నాయకులు అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాజీ కార్పొరేటర్, పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి గంగాధర్, నక్కా శ్రీనగేష్ మాట్లాడారు. అసలు ఉచిత ఇసుక విధానం అమలు కావడం లేదని విమర్శించారు. రాజమహేంద్రవరం కోటిలింగాల రేవు నుంచి గామన్ వంతెన వరకు 15 ఇసుక ర్యాంపులు ఉన్నాయని, అక్కడ ఇసుక డ్రెడ్జింగ్ చేస్తున్నారే తప్ప ప్రజలకు ఉచితంగా ఇవ్వడం లేదన్నారు. బాట ఛార్జీలు, లోడింగ్ ఛార్జీలు, లారీకి 2 వేలు ఇలా ఎవరికి ఇష్టమొచ్చినట్టుగా వారు వసూళ్లు చేస్తున్నారన్నారు. దోచుకోవడమే పరమావధిగా పెట్టుకున్నారన్నారు. 200 మంది సభ్యులతో బోట్స్‌మెన్ సొసైటీ ఉన్నా వారికి ఏ మేరకు ఇస్తున్నారన్న దానిపై కూడా స్పష్టత లేదన్నారు. దీనిపై త్వరలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో బిల్డర్ చిన్నా, జి.అన్నపూర్ణరాజు, కాటం రజనీకాంత్, దాది గౌరీశంకర్, సోడదాసి సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బిఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి- పెరవలి

బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి పిలుపు మేరకు మంగళవారం దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు పట్నాల విజయ్‌కుమార్, గమ్మపు చిత్రసేను, వెన్నపు సుధాకర్ తెలిపారు. ఇందులో భాగంగా రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఉదయం 10.30 గంటలకు నిరసన జరగుగుతుందన్నారు.

నేరాలు ఘోరాలు

గంజాయి విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ ఎం.అశోక్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బాడితిపోయిన గణేష్ గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో గోదావరి ఏటిగట్టు వద్ద సోమవారం అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. అతడి వద్ద నుంచి 470 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చందుర్తి గ్రామంలో పుష్కర కాలువ గట్టు నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్‌ను ఆదివారం రాత్రి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీతంపేటకు చెందిన ట్రాక్టర్‌గా అధికారులు గుర్తించారు. ట్రాక్టర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. గనుల శాఖకు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి-రావులపాలెం

నియోజకవర్గంలో రోడ్డు మరమ్మత్తు పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండల పరిధిలోని ముమ్మిడివరప్పాడు జాతీయ రహదారి నుంచి వెళ్లే రోడ్డు మరమ్మతు పనులను సోమవారం ఎంఎల్ఎ బండారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసు, రోడ్లు భవనాలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో రామానుజన్ జయంతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల్లో భాగంగా డైరెక్టర్ కె.ముల్లారావు ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత శాస్త్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచి గణితంపై అభిరుచి అలవాటు చేసుకుని నిష్ణాతులు కావాలన్నారు. అనంతరం గణిత శాస్త్ర ఎగ్జిబిషన్ డైరెక్టర్ మల్లారావు ప్రారంభించారు.

పాఠశాలల్లో నిబంధనలు, సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జిల్లాలోని ప్రైవేటు యాజమాన్య పాఠశాలలన్నీ ప్రభుత్వ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు తరగతుల నిర్వహణలో ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యాజమాన్య పాఠశాలలు అకడమిక్ క్యాలండర్ ప్రకారం విధిగా సమయ పాలన పాటించాలని తెలిపారు. కేవలం పదో తరగతి విద్యార్థులకు మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించుకునే వెసులుబాటు ఉందన్నారు. టైమ్ టేబుల్ ప్రకారం విద్యార్థులకు స్వల్ప విరామ సమయాలు, మధ్యాహ్న భోజనం సమయాలు ఖచ్చితంగా అమలు చేయాలని, విరామ సమయంలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు, టాయిలెట్ సదుపాయాలు తప్పక కల్పించాలని, టైమ్ టేబుల్ ప్రకారం విద్యార్థులకు కేటాయించిన ఆట సమయాన్ని విధిగా పాటించాలని సూచించారు.

మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని ఉండూరులో సోమవారం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. బేతెస్థ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేశారు. పేద, మధ్యతరగతి మహిళలకు, వితంతువులకు ఆరు నెలలు పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి అనంతరం వారిలో 12 మంది మహిళలకు ఉచితంగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పిశెట్టి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఒక గ్రామంలో ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి చక్కపల్లి రామకృష్ణ, కోశాధికారి మానుపాటి ప్రసాద్, టీచర్ బల్లిపాటి సుశీల పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు అధికారులు విధిగా హాజరవ్వాలి

ప్రజాశక్తి-అల్లవరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నూతన మార్గదర్శకాలపై పిజిఆర్ఎస్ మండల నోడల్ అధికారి, ఎంపిడిఒ బి.కృష్ణమోహన్ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో పిజిఆర్ఎస్‌కు ప్రత్యేక హెల్ప్ డెస్క్ సిబ్బందితో ఏర్పాటు చేశామని, ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విధిగా అన్ని శాఖల అధికారులు హాజరై అర్జీదారుల సమస్యల పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చిన్న సమస్యలకు జిల్లా కేంద్రం వరకు వెళ్లకుండా స్థానికంగా అర్జీలు ఇచ్చి పరిష్కారం పొందవచ్చనే అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.కృష్ణమోహన్, ఎఇ ఫకీర్, ఇఒపిఆర్‌డి యు.నాగేంద్ర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడా వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలోని క్రీడాకారులందరికీ అత్యుత్తమ క్రీడా వసతులు కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ కృషి చేస్తుందని, దానిలో భాగంగా ఎపి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు తీసుకుంటున్న చొరవ హర్షించదగ్గ విషయమని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు.

సోమవారం పట్టణంలోని ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 41వ సబ్-జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలన చేసి యారోను విడిచిపెట్టి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వాసు మాట్లాడారు. ఉభయగోదావరి జిల్లాల క్రీడాకారులకు

ఆర్చరీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు, రవినాయుడు

ప్రయోజనకరంగా రాజమహేంద్ర వరంలో స్పోర్ట్స్ కాంప్లెక్సులు, మల్టీపర్స్ ఇండోర్ స్టేడియంలు, స్పోర్ట్స్ ఎరీనాల ఏర్పాటుకు శాప్ తీసుకుంటున్న చర్యలు సంతోషదాయకమన్నారు. శాప్ చేస్తున్న కృషికి పూర్తి సహకారం అందిస్తానన్నారు.

జాతీయస్థాయి పోటీలు, ఖేలో ఇండియా పోటీలను సైతం రాజమహేంద్రవరంలో నిర్వహించేందుకు కావాల్సిన క్రీడాసదుపాయాలను కల్పించటానికి ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని శాప్ ఛైర్మన్ రవినాయుడు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎపిలో క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. నన్నయ్య యూనివర్సిటీలోని మల్టీపర్పస్ ఇండోర్ హాలు, స్విమ్మింగ్ పూల్, రాజమండ్రిలోని స్టేడియం రోడ్డులో ఉన్న క్రీడావికాస కేంద్రం, త్యాగరాజ్ నగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్సు నిర్మాణాలను త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిడిఒ శేషగిరి, ఆర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెరుకూరి సత్యనారాయణ, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ రవి, స్థానిక నాయకులు సురేంద్రనాథ్ చౌదరి, విజయ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్యులకు దేశవిదేశాల్లో అవకాశాలు..

ప్రజాశక్తి - రాజానగరం

దంత వైద్యానికి దేశవిదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని డెంటల్ కౌన్సిల్ అఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ కె.సతీష్ కుమార్‌రెడ్డి అన్నారు. రాజానగరంలో కెఎల్ఆర్ లెనోరా దంత వైద్య కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే సోమవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా సతీష్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. దంత సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. బిడిఎస్ కోర్సు పూర్తి చేసిన వారికి దంత వైద్య వృత్తిలో వృత్తి నైపుణ్యం ఉండాలన్నారు. దంత వైద్యులు స్వంతంత్రంగా ప్రాక్టీసు చేసుకోవడం ద్వారా స్వయం ఉపాధి పొందొచ్చన్నారు. దంతాలు సక్రమంగా ఉంటే నోటి ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. దంతాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. కళాశాల

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులతో యాజమాన్యం

ఛైర్‌పర్సన్ కె. నాగమణి మాట్లాడుతూ కళాశాలలో 12వ బ్యాచ్ బీడీఎస్ కోర్సు పూర్తి చేసిన వంద మంది వైద్య విద్యార్థులకు, ఎండిఎస్ కోర్సు పూర్తి చేసిన 30 మందికి పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వప్రకాష్ శెట్టి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దల్ సింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరెడ్డి, పీజీ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మణరావు డాక్టర్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణ

విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈ నెల 27న వైసిపి చేపట్టిన పోరుబాట ఆందోళనకు సంబంధించి పోస్టర్‌లను సోమవారం పలుచోట్ల ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 27న ఈదరపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వైసిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటివద్ద సోమవారం పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజలపై రూ.15,485 కోట్ల భారం మోపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, వైసిపి నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు. కుడుపూడి బాబు, పందిరి శ్రీహరి, గుత్తుల చిరంజీవి, మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 నెలల ముందు చంద్రబాబు కరెంట్

అమలాపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

బిల్లులు పెంచం అని చెప్పి ఇప్పుడు యూజర్ ఛార్జెస్ అని బిల్లును పెంచటం సరికాదు అన్నారు. అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలతో ఓట్లు వెయ్యించుకుని ఇప్పుడు ప్రజలను హింసిస్తున్నారని అన్నారు. 27వ తేదీన కరెంట్ బిల్లుల మీద జరగబోయే కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్గన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి గూడపాటి రమాదేవి, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, ముసునూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ రెడ్డిచంటి పాల్గొన్నారు.

మామిడికుదురు పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపుపై పోరుబాట చేపట్టామని వైసిపి రాజోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు తెలిపారు. మామిడికుదురులో జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య ఇంటి వద్ద సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న మలికిపురంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ధర్నాకు అనుమతి కోరుతూ కొత్తపేట డిఎస్‌పి గోవిందరావుకు వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు మండల శాఖ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్, నెడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ పాటి శివకుమార్, సూరిశెట్టి బాబి పాల్గొన్నారు.

రావులపాలెంలో డిఎస్‌పికి వినతిపత్రం అందిస్తున్న గొల్లపల్లి

బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి సాయంపై వినతి

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ భవన నిర్మాణానికి సహకారం అందించాలని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్‌ను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ నారాయణరావు కోరారు. కొత్తపేట ఆర్‌డిఒ కార్యాలయంలో సభ్యులతో కలిసి ఆర్‌డిఒను కలిసిన ఛైర్మన్ నారాయణరావు దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ స్టోరేజీ భవన నిర్మాణం తలపెట్టగా ప్రభుత్వ నిధులు మంజూరు చేసినట్టు ఆర్‌డిఒకు వివరించారు. దీనిపై ఆర్‌డిఒ స్పందించి తన పూర్తి సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సత్తిరాజు, ఆదిత్య కిరణ్, సభ్యులు గుబ్బల మూర్తి, తమ్మన సాయిప్రసాద్, గమిడి శ్రీను, భీమేశ్వరరావు, మట్టా బాలు పాల్గొన్నారు.

చెముడులంక హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరిచినట్టు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దండే సత్తిబాబు, హెచ్ఎం శివరామ్‌కుమార్ తెలిపారు. ఇటీవల కడపలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తంగ్‌తా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఎస్వివిఎస్ పవన్ కుమార్, టిడిఎస్ మణికంఠ, ఎస్.జాన్ రూపేష్, ఎఎంఎస్ఆర్ఎస్ దుర్గబాబు అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. జనవరిలో ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు వారు ఎంపికయ్యారన్నారు. దీంతో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి రాము, నేతలు నాగిరెడ్డి సత్యానందం, హెచ్ఎం శివరామ్‌కుమార్ పీడీ సత్తిబాబును ఘనంగా సత్కరించారు.

సాయం అందిస్తున్న మాజీ జెడ్‌పిటిసి అన్నపూర్ణ

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అయినవిల్లి

చింతనలంకలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అమలాపురం పట్టణానికి చెందిన శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహారావు సమకూర్చిన దుస్తులను, ఆర్థిక సాయం మాజీ జెడ్‌పిటిసి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ అందించారు. అన్నపూర్ణ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నది పాఠ్యాంశంలో భాగంగా శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం సేవల ద్వారా నిరూపిస్తున్నారని ప్రశంసించారు. కొన్నేళ్లుగా ఈ మండలంలో వరద, కరోనా బాధితులకు ఆహారం పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సంస్థలే కాక వ్యక్తులు కూడా సమాజంలో పట్ల ప్రమాద బాధితుల పట్ల బాధ్యతగా అండగా నిలవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో సేవా రత్న కరాటం ప్రవీణ్, ప్రిన్సిపల్ కె.మనోహర్, యాలంగి వరప్రసాద్, చోడే జాన్‌పాల్, సూరజ్, కె.శ్రావణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

డా॥ B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, చింతనలంక గ్రామం, D.No. 3-176, మసీద్‌సెంటర్‌కి చెందిన షేక్ సుభాన్ S/o బాబ్జీ షేక్ అను నా యొక్క No. R5900619 నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్టు ఇంటి దగ్గర నుండి జిరాక్స్ నిమిత్తం ముక్తేశ్వరం సెంటర్‌కి వెళ్లి వస్తుండగా పడిపోయినది. దొరికినవారు ఈ సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు.

Cell: 80741 17303.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.8/2018

Between:-

శ్యామల మురళి మరియు 1 వగైరాలు ...వాదులు

మరియు

జంపన అనిత మరియు 2 వగైరాలు ...ప్రతివాదులు

To.

2వ ప్రతివాది: సబ్బెళ్ల రత్నారెడ్డి S/o.సత్తిరెడ్డి, హిందూ, 34సం॥లు. డోర్‌నెం. 24-28/4-14, గణపతిరావు వీధి, గాంధీనగరం, దుర్గాపురం, విజయవాడ అర్బన్, కృష్ణజిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో 2వ ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది.06-01-2025** వ సం॥కు వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన ఉదయం గం॥ **10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడముతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వేమూరి వి. ఆర్. సుబ్రమణ్యం

వాది తరపు అడ్వకేట్

అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా

సెల్ : 9912946959

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - తాళపూడి

మండలంలో రెండు కుటుంబాలకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం అందజేశారు. పెద్దేవం గ్రామానికి చెందిన అంబటి దుర్గ కుటుంబానికి రూ.40,028, ప్రక్కిలంక గ్రామానికి చెందిన పెంట వీర వెంకట రత్నాజీ కుటుంబానికి రూ.81,101 విలువ చేసే చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, మాజీ ఎంపిపి కె.కోట్నిస్, నాయకులు బోడపాటి గంగరాజు, కోడి శంకరం తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి

ప్రజశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సులు, ఉపాధి హామీ, పిజిఆర్ఎస్, పిఆర్ రెవెన్యూ కలెక్షన్స్, హౌస్ హోల్డ్ సర్వే, ఎన్‌పిసిఐ కార్యకలాపాలు, జల్ జీవన్ మిషన్ తదితర అంశాలపై జెసి ఎస్.చిన్నరాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తిలతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు అర్జీలు పరిష్కారం చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీలను కేటగిరీల వారీగా విభజించడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రహదారుల పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 654 సిసి రోడ్ల నిర్మాణానికి ఇప్పటి వరకూ 252 పనూర్తయ్యాయన్నారు. అలాగే చెత్త సేకరణ వివరాలు పిఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. 299 పంచాయతీల్లో 248 గ్రామాల డేటా ఎంట్రీ నమోదు చేశారన్నారు. ఇదే తీరు కొనసాగితే ఎంపిడిఒను బాధ్యులను చేస్తానని స్పష్టం చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలులో ఎన్‌పిసిఐ పోర్టల్ లబ్ధిదారుల వివరాలు అనుసంధానం చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినవి

చింతపల్లి వెంకటరమణS/o.సత్యన్నారాయణ అను నేను ది.20-12-2024 సం॥తేదీన పొన్నాడ నుండి నాగులాపల్లి జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా దారి మార్గంలో **ది.25-03-2024** సం॥ తేదీన చింతపల్లి నూకిరెడ్డి గారు నా పేరున పిఠాపురం స॥రి॥వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ **నెం.522/2004** గా రిజిష్టీ కాబడిన ఒరిజినల్ గిఫ్ట్ డీడ్ పడిపోయినది. ఎంత వెతికిననూ కనిపించలేదు. కావున ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేసిన ఎడల తగు బహుమతి ఇవ్వబడును.

చింతపల్లి వెంకటరమణ

సెల్: 9866182966

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.37/2024 in E.P.54/2023 in O.S.161/2021

Between:

వాసంశెట్టి బాబూరావు ...D.H.R/Platintiff

మరియు

వాసంశెట్టి మహాలక్ష్మి & తాతరావు మరియు ఇతరులు ...JDR.S/Defendants

To

JDRNO.1:-వాసంశెట్టి మహాలక్ష్మి & తాతరావు S/o.అప్పారావు, 55 సం॥లు, వ్యవసాయం, నక్కుళ్ళమ్మ గుడి వీధి, నవకంద్రవాడ, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

JDRNO.2:-వాసంశెట్టి సూరిబాబు S/o. అప్పారావు, 45సం॥లు, వ్యవసాయం, భారతి మెస్ వారి వీధి, గ్రామసచివాలయం నెం.1, దుర్గమ్మ గుడి, వలసపాకలు జంక్షన్, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు EA.లో 1వ మరియు 2వ JDR లు అయిన వాసంశెట్టి మహాలక్ష్మి & తాతరావు మరియు వాసంశెట్టి సూరిబాబు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు **E.A.37/2024** లో ఎన్నిసార్లు నోటీసులు పంపించిన సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ది.07-01-2025** వ తేదీన ఉదయం **10.30** గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపనలు ఏమైనా ఉన్నచో తెలియజేసుకొనవలసినదిగా ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాను.

//By Order of the Hon'ble Prl.Junior Civil Judge Court Pithapuram//

G.Surya Prakash Rao

Advocate, Pithapuram

Cell.7013442337,9440584483

అధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

సాగులో అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు పొందొచ్చని ఆర్‌డిఒ కార్యాలయ ఉప గణాంక అధికారి పి.సోమరాజు అన్నారు. సోమవారం పోచవరంలో కొమ్మరాజు నాగేశ్వరరావు, ఎండపల్లి నాగరాజులకు సంబంధించి మినప చేల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఎకరాకు ఆరు బస్తాల దిగుబడి వచ్చినట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు ఈశ్వర్, సాయి భార్గవ్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు

అభివృద్ధిపైనే దృష్టి : ఎంఎల్ఎ ముప్పిడి

ప్రజాశక్తి - తాళ్లపూడి

నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అధ్యక్షతన సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల నుంచి ప్రతి గింజ కొనుగోలు చేసి వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో ఆయా శాఖల పనితీరును ఎంఎల్ఎ అడిగి తెలుసుకున్నారు. గజ్జరం ఎంపిటిసి సభ్యుడు గుంటి చిన్నబ్బాయి మాట్లాడుతూ గజ్జరం, పైడిమెట్ల గ్రామాల మధ్య పాత సామగ్రి కొనుగోలు చేసే షాపులు పెరిగిపోతున్నాయని దీనివలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, సారాను అరికట్టాలనికోరారు. ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత అధికారుల తీరు మారిందన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రమణ, డిటి భారతి, జడ్‌పి వైస్ ఛైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

దీపక్‌రాజ్‌కి గరికపాటి కళా కౌముది అవార్డు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరానికి చెందిన రచయిత దీపక్‌రాజ్‌కి ఈ ఏడాది గరికపాటి రాజారావు కళాకౌముది అవార్డును అందించనున్నామనిప్రజ్ఞ సాహితి, పుల్లెపు తాతయ్య మెమోరియల్(పిటిఎమ్) సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 జనవరి 5న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరంలో జరిగే పిటిఎమ్ సంస్థ 17వ వార్షికోత్సవంలో ఈ అవార్డుని ప్రదానం చేస్తామని తెలిపారు. దీపక్‌రాజ్ పుట్టింది కోనసీమలోనే అయినప్పటికీ రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారన్నారు. చిన్నతనంలో రేడియో నాటికలతో ఆయన ప్రస్థానం ప్రారంభమైందన్నారు. స్టేజి నాటకాలతో పాటూ టివి సీరియల్స్, సినిమాల్లో నటించారన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఇండియాలో బ్రాంచ్ మేనేజరుగా పనిచేశారన్నారు. వార పత్రికలకు, మాసపత్రికలకు కథలు రాయడం ప్రవృత్తిగా మార్చుకున్నారన్నారు. దాదాపు 68 కథలు, 2 సీరియల్స్ రాశారని తెలిపారు. 'మన కోనసీమ కథలు' మంచి పేరు తెచ్చాయన్నారు. ఈ ప్రజ్ఞను గుర్తించి గరికపాటి రాజారావు కళా కౌముది అవార్డు అందిస్తున్నామన్నారు.

కాల్దరి ఉపసర్పంచ్‌కు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని కాల్దరి ఉపసర్పంచ్ ఈర్పిన సత్యనారాయణ కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. ఇటీవల సత్యనారాయణ మాతృమూర్తి సత్యవతి(92) ఇటీవల మరణించారు. దీంతో మంత్రి దుర్గేష్ కాల్దరి లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట కూటమి నాయకులు, అభిమానులు ఉన్నారు.

ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరిజిల్లా, రాజమహేంద్రవరం, గాధాలమ్మ నగర్, డోర్‌నెం.88-3-5రు కాపురస్తులు (లేటు) చింతలపాటి సన్యాసిరాజు గారి కుమారుడు చింతలపాటి వి.ఎస్.ఎస్.ఆర్.ఆర్.రాజు గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు తన స్వాధీనంలోగల ఈదిగువ ఉదహరించిన దస్తావేజులు తన దగ్గర ఉద్యోగం చేస్తున్న గొట్టుముక్కల సురేష్‌కుమార్ రాజు గారికి ఇచ్చి జిరాక్సుకాపీలు తీయించమని అప్పగించగా, అవి పెద్దాపురం మెయిన్‌రోడ్డులో గల జిరాక్సు షాపులో జిరాక్సు కాపీలు తీసుకొని వస్తూండగా ఒరిజినల్ దాస్తావేజులు పడిపోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అప్పగించ వలసినదిగా కోరుచున్నాను.

దస్తావేజులు వివరములు:-

1. ది.25-3-2013తేదీన రాజమండ్రి కాపురస్తులు జాస్తి సుబ్బారావు వగైరాలు రాజమండ్రి గాధాలమ్మనగర్ కాపురస్తులు (లేటు) చింతలపాటి రామరాజు గారి కుమారుడు చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి మున్సిపల్ ఏరియాలో చేరిన పిడింగొయ్యి గ్రామం, డోర్.నెం.3-32రుకు చేర్చిన ప్లాటు నెం.50కు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**1872/2013.**
2. ది.27-10-2004తేదీన రాజమండ్రి కాపురస్తులు పేరిచర్ల శివరామరాజు గారి భార్య **పేరిచర్ల వెంకటరమణి** గార్కి భీమవరం గ్రామకాపురస్తులు గెడ సాయిపద్మిని గారు రాజమండ్రి గాధాలమ్మనగర్ డోర్.నెం.89-5-3రుకు చేర్చిన 12, 13 ప్లాట్లుకు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**7663/2004.**
3. ది.02-11-2018తేదీన విశాఖపట్నం గ్రామకాపురస్తురాలు పేరిచర్ల శివరామరాజు గారి భార్య **పేరిచర్ల వెంకటరమణి** గారు చింతలపాటి సన్యాసిరాజు గారి భార్య చింతలపాటి గిరిజ గారికి రాజమండ్రి కార్పొరేషన్ ఏరియాకు చెందిన రాజమండ్రి గాధాలమ్మనగర్ డోర్.నెం.89-5-3రుకు చేర్చిన 12, 13 ప్లాట్లుకు సంబంధించిన శెటిల్‌మెంటు రిజిష్టర్డు ద.నెం.**6192/2018.**
4. ది.1-12-2011తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, దుర్గాపూర్ గ్రామకాపురస్తులు చింతలపాటి వెంకట సత్య సూర్య రఘురామరాజు గారి భార్య చింతలపాటి రాధ గారికి రాజమండ్రి శ్యామలానగర్ కాపురస్తులు బిక్కిన వీరాస్వామి, బిక్కిన ఉషారాణి గార్లు రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా డోర్.నెం.88-3-5రుకు చేర్చిన ఆర్.ఎస్.నెం.365, 366, 367లలో గల 720చ.గ.లు ప్లాటునెంబర్లు 29, 30లకు చెందిన క్రియ దస్తావేజు ద.నెం.**7034/2011.**
5. ది.7-6-2008తేదీన రాజమండ్రి కాపురస్తులు బిక్కిన వీరాస్వామి వగైరాలు చింతలపాటి రామరాజు గారి కుమారుడు చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి మున్సిపల్ ఏరియాకు చెందిన డోర్.నెం.89-6-5రుకు సమీపంన గల ఆర్.ఎస్.నెం.367రు చేర్చిన ప్లాటు నెం.16కు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**3171/2008.**
6. ది.25-11-11తేదీన రాజమండ్రి కాపురస్తులు బిక్కిన జగదీష్‌బాబు రాజమండ్రి కాపురస్తులు చింతలపాటి రామరాజు గారి కుమారుడు చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా గాధాలమ్మ ఏరియాకు చెందిన డోర్.నెం.88-3-5రుకు చేర్చిన ప్లాటు నెం.34, 35, 36లకు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**6908/2011.**
7. ది.28-6-2005తేదీన రాజమండ్రి కాపురస్తులు చిట్టూరి చంద్రం గారి కుమార్డు చిట్టూరి వెంకట పుల్లేశ్వరరావు విశాఖపట్నం కాపురస్తురాలు పేరిచర్ల శివరామరాజు గారి భార్య **పేరిచర్ల వెంకటరమణి** గారికి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా ఆర్.ఎస్.నెం.365, 366, 376లలో గల ప్లాటు నెం.31, 32, 33లకు సంబంధించిన క్రియ దస్తావేజు ద.నెం.**5819/2005.**
8. ది.27-10-2004తేదీన పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం గ్రామకాపురస్తులు గడా సురేష్‌కుమార్ గారి భార్య గడా సాయి పద్మిని శ్రీమతి మరియు శ్రీ చింతలపాటి రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున ఛీఫ్ ట్రస్టీ చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి గాధాలమ్మనగర్ సమీప డోర్.నెం.89-5-3రుకు చేర్చిన ప్లాటు నెం.14కు సంబంధించిన క్రియ దస్తావేజు ద.నెం.**7712/2004.**
9. ది.03-01-2019తేదీన చింతలపాటి వి.ఎస్.ఎస్.ఆర్.ఆర్.రాజు గారు **పేరిచర్ల వెంకటరమణి** వగైరాలకు శ్రీనివాసా ఫెర్రో ఎలాయిస్ తరుపున, గిరిజా స్మెల్టర్స్ తరుపున, గాయత్రి మినరల్స్ తరుపున దాస్తావేజులు డిపోజిట్ చేసి తనఖా పెట్టిన దస్తావేజు నెం.**122/2019.**

(వేదుల సుబ్రహ్మణ్యం)

అడ్వకేట్, పెద్దాపురం,

సెల్‌నెం.90526 99989